


# కెరటం న్యూస్

(సామాన్యుడి ఆయుధం)




Published from.. Hyderabad, Khammam, Warangal, Nalgonda

సంపుటి : 04 సంచిక :198 | సోమవారం 21 జులై 2025 | ఎడిటర్ : వనం నాగయ్య | పేజీలు : 4 ఫోన్ : 9441877695




# హిందీని రుద్దితే చూస్తూ ఊరుకోం: కేటీఆర్

- పునర్విభజనలో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుంది
- ఓటర్ల హక్కుల ఉల్లంఘనపై ఎన్నికల కమిషన్ సమాధానం చెప్పాలి
- దేశానికి జాతీయ భాష అవసరం లేదు: భిన్నత్వమే భారత సౌందర్యం
- రాజకీయ లబ్ధి కోసం విభేదాలు సృష్టించొద్దు
- కేంద్రం పునర్విభజనపై చర్చ కూడా జరపలేదన్న కేటీఆర్

**న్యూస్ డెస్క్, 20 జూలై (కెరటం న్యూస్):** మంద బలం, అధికారం ఉందన్న అహంకారంతో జాతీయ భాషగా హిందీని బలవంతంగా రుద్దుతామంటే చూస్తూ ఊరుకునేది లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హెచ్చరించారు. ఈ విషయంలో తెలంగాణలోని ప్రధాన రాజకీయ పార్టీలన్నీ ఏకాభిప్రాయంతోనే ఉన్నాయని స్పష్టం చేశారు. జైపూర్‌లో జరుగుతున్న టాక్ జర్నలిజం 9వ ఎడిషన్ చర్చ కార్యక్రమంలో కేటీఆర్ పాల్గొన్నారు. జనాభా నియంత్రణను అద్భుతంగా పాటించిన దక్షిణాది రాష్ట్రాలకు నియోజకవర్గ పునర్విభజనలో తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. ఉత్తర భారతదేశ ఎంపీల సంఖ్య ఆధారంగా నిర్ణయించబడే కేంద్ర ప్రభుత్వం దక్షిణ భారతదేశ ప్రయోజనాలు, ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేసే అవకాశం ఉండదని అన్నారు. ఉత్తరప్రదేశ్ లాంటి ఒక్క రాష్ట్రం కేంద్ర ప్రభుత్వ ఏర్పాటులో కీలకంగా మారడం సమాఖ్య వ్యవస్థకు మంచిది కాదన్నారు. తనకు ఇష్టం వచ్చిన పనులు చేస్తానని బీజేపీ అనుకుంటే ఆ తర్వాత జరిగే పరిణామాలకు ఆ పార్టీనే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.

ఇండియాలో అర్హత కలిగిన ఏ ఒక్క వ్యక్తి కూడా తన ఓటు హక్కును కోల్పోకూడదన్నారు. బీహార్‌లో జరుగుతున్న ఎన్నికల ఓటర్ల సవరణ ఇది మొదటిసారి కాదని.. ఈసారి మాత్రం తీవ్రమైన విమర్శలు వినిపిస్తున్నాయని అన్నారు. ఈ విషయంలో భారత ఎన్నికల కమిషన్ ఏంచేస్తుందని ప్రశ్నించారు. రాజకీయ లబ్ధి కోసం, ఎన్నికల్లో గెలవడం కోసం ప్రజల మధ్య విభేదాలు, విద్వేషాలు సృష్టించడం చాలా సులభమని, ప్రజలను విడగొట్టే రాజకీయ కుట్రలకు అనుగుణంగా బీహార్ పరిణామాలు ఉన్నాయన్న అనుమానం కలుగుతుందని కేటీఆర్ పేర్కొన్నారు.

## ఈ మాట చెప్పడానికి సిగ్గు లేదా?

### : సర్కార్‌పై మాజీ ఎమ్మెల్యే గండ్ర ఫైర్



**న్యూస్ డెస్క్, 20 జూలై (కెరటం న్యూస్):** ప్రకృతి సహకరించకున్నా రైతులు పంట పండిస్తున్నారని.. రైతులు యూరియా దొరక్క తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రేక్షకపాత్ర పోషిస్తున్నదని అన్నారు. భూపాలపల్లి నియోజకవర్గం మొగుళ్లపల్లిలో ఎరువుల కోసం రైతులు రోడ్డు ఎక్కారని అన్నారు. రైతుల పక్షాన తాము రోడ్డు ఎక్కాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. రైతులను మోసం చేసి అధికారంలోకి వచ్చారని ఆరోపించారు.

## ఎంత మందిని జైలుకు పంపినా వైసీపీని అణచలేరు

### : అంబటి రాంబాబు



**న్యూస్ డెస్క్, 20 జూలై (కెరటం న్యూస్):** వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి అరెస్ట్ ఏపీ రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపుతోంది. ఆదివారం ఏపీ లిక్కర్ స్కాం కేసులో మిథున్ రెడ్డికి రిమాండ్ విధించింది ఏసీబీ కోర్టు. ఈ క్రమంలో మిథున్ రెడ్డి అరెస్ట్ పై స్పందించిన మాజీ మంత్రి అంబటి రాంబాబు చంద్రబాబును ఉద్దేశించి ఘాటైన వ్యాఖ్యలు చేశారు. ఎన్ని వందల మందిని అరెస్ట్ చేసినా వైసీపీ అణచలేరని అన్నారు అంబటి. గత టిడిపి ప్రభుత్వ హయాంలో విచ్చలవిడిగా ఎక్కడబడితే అక్కడ, ఎమ్మార్పీ రేట్లకంటే ఎక్కువ అమ్మారని అన్నారు.

## గాయకుడు రాహుల్ సిప్లిగంజ్‌కు రూ.కోటి నజరానా



**న్యూస్ డెస్క్, 20 జూలై (కెరటం న్యూస్):** గాయకుడు రాహుల్ సిప్లిగంజ్‌కు తెలంగాణ ప్రభుత్వం రూ.కోటి నజరానా ప్రకటించింది. ఎన్నికల ముందు రాహుల్ సిప్లిగంజ్‌కు రూ.10లక్షల ఆర్థిక సాయం ప్రకటించిన రేవంత్‌రెడ్డి... కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రూ.కోటి ప్రోత్సాహకం అందిస్తామని చెప్పారు. గతంలో ఇచ్చిన హామీ మేరకు పాతబస్తీ బోనాల సందర్భంగా తాజాగా.. రూ.కోటి నజరానా ప్రకటించారు. స్వయం కృషితో ఎదిగిన రాహుల్ సిప్లిగంజ్ యువతకు ఆదర్శమని ఈ సందర్భంగా సీఎం అన్నారు.

## స్పైస్ జెట్ విమానంలో సాంకేతిక లోపం



**న్యూస్ డెస్క్, 20 జూలై (కెరటం న్యూస్):** ఇటీవల కాలంలో విమానయాన సర్వీస్‌లలో అనేక సమస్యలు తలెత్తుతూ.. ప్రమాదాలు చోటు చేసుకుంటున్న సంగతి తెలిసిందే. అహ్మదాబాద్ విమాన ప్రమాదం తర్వాత.. దేశవ్యాప్తంగా నడిచే అన్ని విమాన సర్వీస్‌లలో ఈ సమ్యలు తలెత్తుతూనే ఉన్నాయి. అయితే పైలెట్ల అప్రమత్తతో అహ్మదాబాద్ లాంటి భారీ ప్రమాదాలు చోటు చేసుకోకుండా నివారించ గలుగుతున్నారు.

## బీజేపీ చెబితే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా - రాజాసింగ్



**న్యూస్ డెస్క్, 20 జూలై (కెరటం న్యూస్):** బీజేపీకి ఇటీవల రాజీనామా చేసిన గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ యూటర్న్ తీసుకున్నట్లు కనిపిస్తుంది. హైకమాండ్ ఆదేశిస్తేనే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని వ్యాఖ్యానించారు. ఆదివారం లాల్ దర్వాజ బోనాల ఉత్సవాల్లో రాజాసింగ్ పాల్గొన్నారు. సింహవాహిని అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా గోషామహల్ ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ సంచలన కామెంట్స్ చేశారు.

నేను పక్కా హిందూ నేతను...

కమలం పార్టీకి రాజీనామా చేసిన నేపథ్యంలో ఆయన కాంగ్రెస్, బీఆర్ఎస్, శివసేన వంటి పార్టీలోకి వెళ్తారని ప్రచారం జరిగింది. ఈ నేపథ్యంలోనే ఆయన ఏ పార్టీలోకి వెళ్లే ఆలోచన లేదని కుండబద్దలు కొట్టారు. ఎంఐఎంతో దోస్తీ ఉన్న కాంగ్రెస్ పార్టీలో చేరబోనని క్లారిటీ ఇచ్చారు. నేను పక్కా హిందూ నేతను.. భారతదేశానికి సేవ చేస్తున్న నరేంద్ర మోడీ, అమిత్ షా లకు ప్రచారకుడిగా పనిచేస్తానని స్పష్టం చేశారు.

## రాష్ట్రాన్ని, ప్రజలను సుభిక్షంగా చూడాలని అమ్మవారిని కోరుకున్నా

### : డిప్యూటీ సీఎం భట్టి



**న్యూస్ డెస్క్, 20 జూలై (కెరటం న్యూస్):** తెలంగాణ రాష్ట్రాన్ని, రాష్ట్ర ప్రజలను సుభిక్షంగా చూడాలని అమ్మవారిని కోరుకున్నానని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. ఆషాడమాస బోనాల పండుగ పురస్కరించుకుని ఆదివారం హైదరాబాద్ ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్?తో కలిసి లాల్ దర్వాజా అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. ఈ సందర్భంగా భట్టి విక్రమార్కకు ఆలయ అర్చకులు, అధికారులు ఘన స్వాగతం పలికారు.

## విదేశీ మీడియాపై కేంద్రమంత్రి ఫైర్



**న్యూస్ డెస్క్, 20 జూలై (కెరటం న్యూస్):** ఎయిర్ ఇండియా బోయింగ్ 787 డ్రీమ్ లైనర్ విమాన ప్రమాదంపై విదేశీ మీడియా చేస్తున్న ప్రసారాలపై కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. పాశ్చాత్య దేశాల మీడియా వివాదాస్పద, ఊహాగానాలతో కూడిన కవరేజీ ఇస్తోందని మండిపడ్డారు.

## ఇచ్చిన హామీలను నెరవేర్చుతున్నాం

### : మంత్రి వివేక్ వెంకటస్వామి



**న్యూస్ డెస్క్, 20 జూలై (కెరటం న్యూస్):** ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి స్థాయిలో అమలు చేస్తుందని రాష్ట్ర కార్మిక, గనుల ఉపాధి శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి స్పష్టం చేశారు.

ఆదివారం చెన్నూర్ మండలం కిష్టంపేటలో ఏర్పాటు చేసిన 'ఇందిరా మహిళా శక్తి సంబరాలు' కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొత్తగా మంజూరైన రేషన్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేయగా, స్వయంశక్తి మహిళా సంఘాలకు రూ.25 కోట్లు విలువైన వడ్డీలేని రుణాల చెక్కులను అందజేశారు.

## పాతబస్తీ మొత్తం ఆలయాలు నిర్మిస్తాం..

### - బండి సంజయ్



**న్యూస్ డెస్క్, 20 జూలై (కెరటం న్యూస్):** బోనాల పండుగ సందర్భంగా హైదరాబాద్‌లోని లాల్ దర్వాజ అమ్మవారి ఆలయాన్ని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సందర్శించారు. ఈ సందర్భంగా అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించి, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అక్కడ మీడియాతో మాట్లాడారు. హిందూ ధర్మ పరిరక్షణ కోసం అంతా కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో హిందువుల పండుగలు వస్తే.. ఆలయాలకు నిధులు అడుక్కోవాల్సిన పరిస్థితి దాపురించిందని అసహనం వ్యక్తం చేశారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రాగానే పాతబస్తీలోని గల్లీ గల్లీకి ఆలయాలు నిర్మిస్తామని సంచలన ప్రకటన చేశారు.

## హైదరాబాద్‌లో ముగిసిన బోనాలు..



**న్యూస్ డెస్క్, 20 జూలై (కెరటం న్యూస్):** బోనాల పండుగ సందర్భంగా హైదరాబాద్‌లోని లాల్ దర్వాజ అమ్మవారి ఆలయాన్ని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సందర్శించారు. ఈ సందర్భంగా అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించి, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అక్కడ మీడియాతో మాట్లాడారు. హిందూ ధర్మ పరిరక్షణ కోసం అంతా కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో హిందువుల పండుగలు వస్తే.. ఆలయాలకు నిధులు అడుక్కోవాల్సిన పరిస్థితి దాపురించిందని అసహనం వ్యక్తం చేశారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రాగానే పాతబస్తీలోని గల్లీ గల్లీకి ఆలయాలు నిర్మిస్తామని సంచలన ప్రకటన చేశారు.

# బీజేపీ చెబితే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తా - రాజాసింగ్



**న్యూస్ డెస్క్, 20 జూలై (కెరటం న్యూస్):** బీజేపీకి ఇటీవల రాజీనామా చేసిన గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ యూటర్న్ తీసుకున్నట్లు కనిపిస్తుంది. హైకమాండ్ ఆదేశిస్తేనే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని వ్యాఖ్యానించారు. ఆదివారం లాల్ దర్వాజ బోనాల ఉత్సవాల్లో రాజాసింగ్ పాల్గొన్నారు. సింహవాహిని అమ్మవారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా గోషామహాల్ ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ సంచలన కామెంట్స్ చేశారు.

నేను పక్కా హిందూ నేతను...

కమలం పార్టీకి రాజీనామా చేసిన నేపథ్యంలో ఆయన కాంగ్రెస్, బీఆర్ఎస్, శివసేన వంటి పార్టీలోకి వెళ్తారని ప్రచారం జరిగింది. ఈ నేపథ్యంలోనే ఆయన ఏ పార్టీలోకి వెళ్లే ఆలోచన లేదని కుండబద్దలు కొట్టారు. ఎంఐఎంతో దోస్తీ ఉన్న కాంగ్రెస్ పార్టీలో చేరబోనని క్లారిటీ ఇచ్చారు. నేను పక్కా హిందూ నేతను.. భారతదేశానికి సేవ చేస్తున్న నరేంద్ర మోడీ, అమిత్ షా లకు ప్రచారకుడిగా పనిచేస్తానని స్పష్టం చేశారు.

అధిష్టానం చెబితేనే రిజైన్...

పువ్వు గుర్తుపై గెలిచిన తాను అధిష్టానం ఆదేశిస్తేనే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని తేల్చి చెప్పారు. ఉప ఎన్నిక వస్తే తనకు ఎలాంటి అభ్యంతరం లేదని, గోషామహాల్ లో బై పోల్ వస్తే పార్టీ ఎవరికి టికెట్ ఇస్తుందో తెలియదన్నారు. బీజేపీ అధిష్టానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటే దానికి కట్టుబడి ఉంటాని అన్నారు. తన చివరి శ్వాస వరకు హిందుత్వం కోసం పోరాటం చేస్తానని అన్నారు. బీజేపీ అధిష్టానంపై ఎలాంటి వ్యతిరేక భావం లేదని అన్నారు.

# ఎంత మందిని జైలుకు పంపినా వైసీపీని అణచలేరు: అంబటి రాంబాబు

**న్యూస్ డెస్క్, 20 జూలై (కెరటం న్యూస్):** వైసీపీ ఎంపీ మిథున్ రెడ్డి అరెస్ట్ ఏపీ రాజకీయాల్లో తీవ్ర దుమారం రేపుతోంది. ఆదివారం ఏపీ లిక్కర్ స్కాం కేసులో మిథున్ రెడ్డికి రిమాండ్ విధించింది ఏసీబీ కోర్టు. ఈ క్రమంలో మిథున్ రెడ్డి అరెస్ట్ పై స్పందించిన మాజీ మంత్రి అంబటి రాంబాబు చంద్రబాబును ఉద్దేశించి ఘాటైన వ్యాఖ్యలు చేశారు. ఎన్ని వందల మందిని అరెస్ట్ చేసినా వైసీపీ అణచలేరని అన్నారు అంబటి. గత టిడిపి ప్రభుత్వ హయాంలో విచ్చలవిడిగా ఎక్కడబడితే అక్కడ, ఎమ్మార్పీ రేట్లకంటే ఎక్కువ అమ్మారని అన్నారు.

గత ఐదు సంవత్సరాల వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు మద్యం వాడకాన్ని తగ్గించాలని ఉద్దేశంతో రేట్లు పెంచమని.. వాడకాన్ని తగ్గించి ఆదాయాన్ని పెంచామని అన్నారు. కాలేజీ రోజుల నుంచే పెద్దిరెడ్డి అంటే చంద్రబాబుకు కక్ష అని.. అందుకే మిథున్ రెడ్డిపై అక్రమ కేసు పెట్టి అరెస్ట్ చేసారని అన్నారు. ఎన్ని వందల మందిని అరెస్ట్ చేసి జైలుకు పంపిన వైసీపీని అణచలేరని అన్నారు.

అక్రమ అరెస్టులతో చంద్రబాబు ఏం సాధించారో చెప్పాలని అన్నారు అంబటి. చంద్రబాబు నాయుడు కంటే మలినం, క్రిమినల్ ఎవరున్నారు చెప్పాలని అన్నారు. చంద్రబాబు జగన్ వ్యక్తిత్వ హననానికి పాల్పడుతున్నారని అన్నారు అంబటి. చంద్రబాబు నాయుడు హయాంలోనే అసలైన మద్యం స్కాన్ జరిగిందని.. గతంలో చంద్రబాబు సోనియా గాంధీ డైరెక్షన్లో పనిచేశారని అన్నారు. చంద్రబాబు తడిగుడ్డతో గొంతు కోసే రకం అంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు అంబటి.

# హైదరాబాద్‌లో ముగిసిన బోనాలు.. నేడు గ్రాండ్‌గా ఘటం ఊరేగింపు

**న్యూస్ డెస్క్, 20 జూలై (కెరటం న్యూస్):** హైదరాబాద్ మహానగరంలో ఆషాఢ మాస బోనాల వేడుకలు ఈ సంవత్సరం జూన్ 26న గోల్కొండ కోటలోని శ్రీజగదంబిక అమ్మవారి ఆలయంలో బంగారు బోనంతో ప్రారంభం కాగా.. ఆదివారం సింహవాహిని బోన సమర్పణతో ముగిశాయి. అయితే బోనాల అనంతరం, జులై 21న హంపి నుండి తీసుకొచ్చిన లక్ష్మి ఏనుగుపై అమ్మవారి ఘటం ఊరేగింపు డప్పు నృత్యాలు, పోతరాజు ప్రదర్శనలతో వైభవంగా జరగనుంది. ఇందుకోసం రాష్ట్ర దేవదాయశాఖ అధికారులు సకల ఏర్పాటు చేశారు. చారిత్రాత్మక గోల్కొండలో వెలసిన జగదాంబిక ఎల్లమ్మ తల్లికి ఆషాడ మాసం తొలి బోనం సమర్పించడంతో జంటనగరాల్లో మొదలైన బోనాల ఉత్సవాలు దేవాదాయ శాఖ, ఇతర శాఖల కృషి, పర్యవేక్షణతో నెల రోజుల పాటు జరిగిన బోనాల ఉత్సవాలు విజయవంతం కావడం పట్ల రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ సంతృప్తి వ్యక్తం చేశారు.

రాష్ట్ర ప్రజల ఆధ్యాత్మిక సంస్కృతికి ప్రతీక బోనాల పండుగ అని ఆమె అభిప్రాయపడ్డారు. ప్రకృతితో మమేకమై జీవించే వ్యవసాయ ఆధారిత సమాజ సాంప్రదాయ సామూహిక తాత్వికత, బోనాల పండుగ సందర్భంగా తెలంగాణ గడ్డమీద నుంచి ప్రపంచానికి ప్రదర్శితం అవుతుందనీ సురేఖ చెప్పారు. తెలంగాణ సాంప్రదాయానికి అద్దంపట్టే బోనాల జాతరతో రాష్ట్రమంతటా ఆధ్యాత్మకత ఉట్టిపడిందనీ వివరించారు. గోల్కొండలో మొదటి బోనంతో ప్రారంభమైన ఆషాఢ బోనాల జాతర లాల్ దర్వాజా సింహవాహిని అమ్మవారికి బోనం సమర్పించడంతో బోనాల ఘటం ముగుస్తుందనీ గుర్తుచేశారు.

కాగా, బోనాల ఉత్సవాలు విజయంతం కావడానికి కృషి చేసిన దేవాదాయ శాఖ సిబ్బంది, రెవెన్యూ శాఖ సిబ్బంది, మున్సిపల్ కార్మికులు, ఎలక్ట్రిసిటీ సిబ్బంది ఇతర శాఖల అధికారులకు, సిబ్బందికి రాష్ట్ర మంత్రి కొండా సురేఖ ధన్యవాదాలు తెలిపారు. అయితే, ఈ సందర్భంగా గత సంవత్సరం కంటే ఈసారి బోనాలకు అధిక నిధులు కేటాయించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, హైదరాబాద్ ఇన్చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్‌కి మంత్రి కొండా సురేఖ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

# రాష్ట్రాన్ని, ప్రజలను సుభిక్షంగా చూడాలని అమ్మవారిని కోరుకున్నా: డిప్యూటీ సీఎం భట్టి

అనంతరం లాల్ దర్వాజ్ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భట్టి మీడియాతో మాట్లాడుతూ.. హైదరాబాద్ జంట నగరాల ప్రజలకు బోనాల పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. బోనాలు తెలంగాణ సంస్కృతిలో ఒక భాగమని అన్నారు. గోల్కొండలో మొదలైన ఆషాడ బోనాలు బల్కంపేట, సికింద్రాబాద్, లాల్ దర్వాజలో విజయవంతంగా కొనసాగుతున్నాయని తెలిపారు.

అమ్మవారికి బోనం సమర్పించేందుకు లక్షలాదిగా వస్తోన్న భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు. మంత్రి పొన్నంతో కలిసి ప్రభుత్వం తరపున అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించడం సంతోషంగా ఉందన్నారు. 1290 కోట్ల రూపాయలతో దేవాలయాల అభివృద్ధికి తమ ప్రభుత్వం నిధులు విడుదల చేసిందని తెలిపారు. నగరంలో బోనాల ఉత్సవాలకు 20 కోట్ల రూపాయలు రిలీజ్ చేశామని చెప్పారు.

# విదేశీ మీడియాపై కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ఫైర్



**న్యూస్ డెస్క్, 20 జూలై (కెరటం న్యూస్):** ఎయిర్ ఇండియా బోయింగ్ 787 డ్రీమ్ లైనర్ విమాన ప్రమాదంపై విదేశీ మీడియా చేస్తున్న ప్రసారాలపై కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. పాశ్చత్య దేశాల మీడియా వివాదాస్పద, ఊహాగానాలతో కూడిన కవరేజీ ఇస్తోందని మండిపడ్డారు. ప్రమాదంపై తుది నివేదిక వెలువడే వరకు ఎలాంటి వ్యాఖ్యలు చేయకుండా ఉండాలని ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. గతంలో బ్లాక్ బాక్స్ దెబ్బతిన్న సందర్భాల్లో డేటాను పొందేందుకు విదేశాలకు పంపేవారని, కానీ ఈసారి ఏఏఐబీ భారత్‌లోనే దీన్ని సాధించడం గొప్ప విజయం అన్నారు. ప్రాథమిక నివేదిక కూడా సిద్ధమైందని ఫైనల్ రిపోర్ట్ వచ్చేవరకు ఎలాంటి వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. పశ్చిమ దేశాల మీడియా ముఖ్యంగా వాల్ స్ట్రీట్ జర్నల్ మరియు రాయిటర్స్ లాంటి సంస్థలు పైలట్లపై నిందలు వేస్తూ, ఆధారాలు లేని కథనాలు ప్రచురిస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. విదేశీ మీడియా సంస్థలను వాటి స్వప్రయోజనాల కోసం ఇలాంటి కథనాలు ప్రచురించకుండా ఉండాలని ఏఏఐబీ కోరింది

# 'పాతబస్తీ మొత్తం ఆలయాలు నిర్మిస్తాం'.. బండి సంజయ్

**న్యూస్ డెస్క్, 20 జూలై (కెరటం న్యూస్):** బోనాల పండుగ సందర్భంగా హైదరాబాద్‌లోని లాల్ దర్వాజ అమ్మవారి ఆలయాన్ని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సందర్శించారు. ఈ సందర్భంగా అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించి, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అక్కడ మీడియాతో మాట్లాడారు. హిందూ ధర్మ పరిరక్షణ కోసం అంతా కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో హిందువుల పండుగలు వస్తే.. ఆలయాలకు నిధులు అడుక్కోవాల్సిన పరిస్థితి దాపురించిందని అసహనం వ్యక్తం చేశారు. తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రాగానే పాతబస్తీలోని గల్లీ గల్లీకి ఆలయాలు నిర్మిస్తామని సంచలన ప్రకటన చేశారు.

మరోవైపు గ్రేటర్ హైదరాబాద్ వ్యాప్తంగా బోనాల పండుగ వైభవంగా జరిగింది. ఆదివారం సెలవు దినం కావడంతో నగరంలోని ఆలయాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి. ముఖ్యంగా నగరంలోని లాల్‌దర్వాజా సింహవాహిని మహాకాళి అమ్మవారి ఆలయం వద్ద నాలుగు ప్రత్యేక క్యూలైన్లను ఏర్పాటు చేశారు. బోనాలు తెచ్చేవారి కోసం ప్రత్యేక క్యూలైన్ అందుబాటులో ఉంచారు. 1200 మంది పోలీసులు, 10 షీ టీమ్స్‌తో ఆలయం వద్ద పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు. భక్తులకు ఇబ్బంది కలగకుండా 2 మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేశారు.

# గాయకుడు రాహుల్ సిప్లిగంజ్‌కు రూ.కోటి నజరానా



**న్యూస్ డెస్క్, 20 జూలై (కెరటం న్యూస్):** గాయకుడు రాహుల్ సిప్లిగంజ్‌కు తెలంగాణ ప్రభుత్వం రూ.కోటి నజరానా ప్రకటించింది. ఎన్నికల ముందు రాహుల్ సిప్లిగంజ్‌కు రూ.10లక్షల ఆర్థిక సాయం ప్రకటించిన రేవంత్‌రెడ్డి... కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రూ.కోటి ప్రోత్సాహకం అందిస్తామని చెప్పారు. గతంలో ఇచ్చిన హామీ మేరకు పాతబస్తీ బోనాల సందర్భంగా తాజాగా.. రూ.కోటి నజరానా ప్రకటించారు. స్వయం కృషితో ఎదిగిన రాహుల్ సిప్లిగంజ్ యువతకు ఆదర్శమని ఈ సందర్భంగా సీఎం అన్నారు.

ఓల్డ్ సిటీ నుంచి 'ఆస్కార్' వరకూ వెళ్లిన కుర్రాడంటూ రాహుల్‌ను 'గద్దర్' అవార్డుల ప్రదానోత్సవ వేడుకలో సీఎం రేవంత్ కొనియాడిన విషయం తెలిసిందే. ప్రస్తుతానికి అతడికి 'గద్దర్' పురస్కారం దక్కలేదని, అతడి ప్రతిభకు తగ్గ అవార్డుగానీ, మరో ప్రోత్సాహకంగానీ ఇవ్వాలని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్కకు సూచించారు.

'కాలేజ్ బుల్లోడా', 'వాస్తు బాగుందే', 'రంగా రంగా రంగస్థలానా', 'బొమ్మోలే ఉన్నదిరా పోరి', 'నాటు నాటు' వంటి సినిమా పాటలు, 'ఓ నా రాహులా', బోనాలు, వినాయక చవితి తదితర స్పెషల్ సాంగ్స్‌తో రాహుల్ శ్రోతలను అలరించారు. 'రంగమార్తాండ'తో నటుడిగానూ ఆకట్టుకున్నారు.

# ఇచ్చిన హామీలను నెరవేర్చుతున్నాం : మంత్రి వివేక్ వెంకటస్వామి

గత ప్రభుత్వం మహిళలను నిర్లక్ష్యం చేసింది.

ఈ సందర్భంగా మంత్రి వివేక్ మాట్లాడుతూ, గత ప్రభుత్వం మహిళలను ఆర్థికంగా బలోపేతం చేస్తామని చెప్పి విస్మరించిందని, మహిళలను కోటీశ్వరులను చేస్తానని కేసీఆర్ ఒక్కడే కోటీశ్వరుడు అయ్యాడని విమర్శించారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో లక్షల కోట్లు నిధులు వృధా చేసి కాంట్రాక్టర్లను ధనవంతులుగా మార్చిన విషయాన్ని గుర్తు చేశారు.

మహిళల ఆర్థిక అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం మద్దతు

కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల ఆర్థిక సాదికారతకు పెద్ద పీట వేసిందని, జిల్లాలోని 246 స్వయం సహాయక మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు మంజూరు చేసి కొత్త మార్గాన్ని చూపిస్తోందన్నారు. అలాగే ఇందిరమ్మ ఇళ్లు, ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలను కూడా సమర్థంగా అందిస్తుందని వివరించారు.

నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలు

భివృద్ధి ప్రాధాన్యతలో భాగంగా మండలంలోని సోమనపెల్లి గ్రామంలో రూ. 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం చేపట్టామని, గత 18 నెలల్లో 500 మందికి సీఎం రిలీఫ్ ఫండ్, నియోజకవర్గంలో 8,000 కొత్త రేషన్ కార్డులు మంజూరు చేశామని తెలిపారు. విద్య, వైద్యం రంగాలను మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని, చెన్నూరులో బస్ డిపో నిర్మాణం కోసం రవాణా మంత్రికి ప్రతిపాదనలు పంపినట్లు పేర్కొన్నారు.

# ఈ మాట చెప్పడానికి సిగ్గు లేదా? : సర్కార్‌పై మాజీ ఎమ్మెల్యే గండ్ర ఫైర్

**న్యూస్ డెస్క్, 20 జూలై (కెరటం న్యూస్):** ప్రకృతి సహకరించకున్నా రైతులు పంట పండిస్తున్నారని.. రైతులు యూరియా దొరక్క తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. ఆదివారం తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రేక్షకపాత్ర పోషిస్తున్నదని అన్నారు. భూపాలపల్లి నియోజకవర్గం మొగుళ్లపల్లిలో ఎరువుల కోసం రైతులు రోడ్డు ఎక్కారని అన్నారు. రైతుల పక్షాన తాము రోడ్డు ఎక్కాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. రైతులను మోసం చేసి అధికారంలోకి వచ్చారని ఆరోపించారు. వరంగల్ రైతు డిక్లరేషన్‌ను అమలు చేయడంలేదని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీని రైతులు అధికారంలోకి తీసుకువస్తే వారికి ప్రభుత్వం ఏం చేసిందని నిలదీశారు. రేవంత్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని.. ఏ మీటింగ్ అయినా కేసీఆర్, కేటీఆర్ పేరు ఎత్తకుండా మాట్లాడడం లేదని అన్నారు. స్కూల్ పిల్లల మీటింగ్‌లో సైతం కేసీఆర్ పేరు ఎత్తకుండా మాట్లాడరని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డికి పరిపాలనపై అనుభవం లేదని అన్నారు. కేంద్రం నుంచి ఎరువులు వస్తేనే తాము ఇస్తామని వ్యవసాయ శాఖ మంత్రి అంటున్నారని, ఈ మాట చెప్పడానికి సిగ్గు లేదా అని ప్రశ్నించారు. కేంద్ర మంత్రి సేంద్రియ వ్యవసాయం చేయాలని అంటున్నారని.. కేంద్రం, రాష్ట్రం దొందూదొందే అని అన్నారు. రైతుల పక్షాన బీఆర్ఎస్ రోడ్డు ఎక్కడం ఖాయమని అన్నారు.

# స్పైస్ జెట్ విమానంలో సాంకేతిక లోపం

కానీ సాంకేతిక లోపాల వల్ల విమానాలు తమ గమ్యాన్ని చేరుకో లేకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.



తాజాగా ఇలాంటి ఘటనే హైదరాబాద్‌లోని శంషాబాద్ విమానాశ్రయంలో చోటు చేసుకుంది. శంషాబాద్ నుంచి తిరుపతి వెళ్లాల్సిన స్పైస్ జెట్ విమానం రన్ వే పై వెళ్తుండగా సాంకేతిక లోపం తలెత్తింది. స్పైస్ జెట్ ఎస్జీ-2138 విమానంలో సాంకేతిక లోపం గుర్తించిన పైలట్ అధికారులకు సమాచారం ఇచ్చాడు. దీంతో తిరుపతి వెళ్లాల్సిన విమానాన్ని స్పైస్ జెట్ ఎయిర్ వేస్ అధికారులు.. రద్దు చేశారు. అయితే ఆ విమానంలో తిరుపతి వెళ్లాల్సిన.. 54 మంది ప్రయాణికులు ఉండటంతో వారికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా మరో విమానంలో పంపించేందుకు అధికారులు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

# హిందీని రుద్దితే చూస్తూ ఊరుకోం: కేటీఆర్

ప్రజలు రోడ్ల మీదకు వచ్చి ఆందోళన, నిరసన తెలపనంత మాత్రాన అంతా బాగుందని అనుకోవద్దని, ఈ దేశంలోని ఓటర్లు రాజకీయ పార్టీలు, వ్యవస్థ మీద చాలా అసంతృప్తిగా ఉన్నారని చెప్పారు. నగరాల్లో ఓటింగ్ పర్సంటేజ్ చాలా తక్కువగా ఉండడం కూడా ఇందుకు కారణమని పేర్కొన్నారు. దేశ అభివృద్ధి, సంక్షేమం కోసం ఫ్యామిలీ ప్లానింగ్‌ను అద్భుతంగా అమలుపరిచిన కేరళ లాంటి దక్షిణాది రాష్ట్రాలకు నియోజకవర్గ పునర్విభజనలో తక్కువ సీట్లు కేటాయిస్తామననడం అన్యాయం కాదా అని ప్రశ్నించారు.

ఉత్తరప్రదేశ్ లాంటి ఫ్యామిలీ ప్లానింగ్ సరిగా అమలు చేయని రాష్ట్రాలకు పార్లమెంట్లో ప్రాతినిధ్యాన్ని పెంచి దక్షిణాదికి తగ్గిస్తామనడం సమాఖ్య వ్యవస్థకు మంచిది కాదన్నారు. ఎమ్మెల్యే స్థానాలను పెంచాలన్నదే తమ పార్టీ అభిప్రాయమని, ఇప్పుడున్న ఎంపీ స్థానాలను అలానే కొనసాగించాలని అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కేవలం తన రాజకీయ ప్రయోజనాలు, లక్ష్యాలకు అనుగుణంగానే పనిచేస్తున్నదని, అందుకే తాము పునర్విభజన విషయంలో కేంద్ర ప్రభుత్వాన్ని నమ్మడం లేదని పేర్కొన్నారు. నియోజకవర్గాల పునర్విభజన విషయంలో భారత ప్రభుత్వం ఇప్పటివరకు ఒక సమావేశాన్ని కూడా ఏర్పాటు చేయలేదని ఆరోపించారు. దేశానికి ఒక జాతీయభాష ఉండాల్సిన అవసరం లేదని, స్వాతంత్రం వచ్చినప్పటి నుంచి దేశం అద్భుతంగా పురోగమిస్తున్నదని, ఇప్పుడు అవసరం లేదని పేర్కొన్నారు. ప్రతి 250 కిలోమీటర్లకు మనదేశంలో భాషా, సంస్కృతి, ఆహారం, వేషభాషలు మారుతాయని పేర్కొన్నారు. కేవలం హిందీ నేర్చుకొని అమెరికా, ఇంగ్లాండ్ లాంటి దేశాలకు వెళ్లి ఏం చేయగలమని నిలదీశారు.

# గుడ్ మార్నింగ్, గుడ్ ఈవెనింగ్ కాదు.. గుండెపై చేయి వేసి 'జై తెలంగాణ' అనండి!

**న్యూస్ డెస్క్, 20 జూలై (కెరటం న్యూస్):** హైదరాబాద్ నగరంలోని బోరబండలో ఆషాఢ బోనాలు ఘనంగా సాగుతున్నాయి. మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫసీయుద్దీన్ ఆధ్వర్యంలో వేడుకలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఈ వేడుకలకు కాంగ్రెస్ ఎమ్మెల్సీ విజయశాంతి హాజరై.. అమ్మవారికి బోనం సమర్పించారు. అమ్మవారి దర్శనం అనంతరం విజయశాంతి మీడియాతో మాట్లాడారు. తెలంగాణను దోచుకోవడానికి మరలా ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. తెలంగాణ నాశనం కోరుకుంటున్న వారికి వినాశనం తప్పదని హెచ్చరించారు. 'తెలంగాణ వచ్చినప్పుడు రాష్ట్రం బంగారు బాతు. బంగారు బాతును విచ్ఛిన్నం చేసేందుకు కొన్ని శక్తులు ప్రయత్నం చేస్తున్నాయి. రాష్ట్రంలోకి వచ్చి మనల్ని విచ్ఛిన్నం చేయాలని చూస్తున్న వారిని ఎదురించాలి. రాష్ట్రంలోకి వస్తున్న శక్తుల పట్ల జాగ్రత్తగా ఉండాలి. తెలంగాణను దోచుకోవడానికి మరలా ప్రయత్నాలు జరుగుతున్నాయి. తెలంగాణ నాశనం కోరుకుంటున్న వారికి వినాశనం తప్పదు. గుడ్ మార్నింగ్, గుడ్ ఈవెనింగ్ కాదు.. పిడికిలి బిగించి గుండెపై చేయి వేసి జై తెలంగాణ అనండి. తెలంగాణ ప్రజల గుండెల్లోనే తెలంగాణ ఉంది, ఎవరు విచ్ఛిన్నం చేయలేరు. పేద ప్రజల పార్టీ కాంగ్రెస్ పార్టీ. త్వరలో ఎన్నికలు జరగబోతున్నాయి. ఎన్నికలు ఎప్పుడూ జరిగినా కాంగ్రెస్ పార్టీదే విజయం. ఏ ఎన్నిక వచ్చినా బాబా ఫసీయుద్దీన్ కుటుంబం గెలవాలని కోరుకుంటున్నా'అని ఎమ్మెల్సీ విజయశాంతి చెప్పారు.



# సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేశ్‌పై దాడికి యత్నం



**న్యూస్ డెస్క్, 20 జూలై (కెరటం న్యూస్):** సికింద్రాబాద్ కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేశ్‌పై దుండగులు దాడికి యత్నించారు. మాణికేశ్వర్‌నగర్‌లో ఫలహారం బండి ఊరేగిస్తుండగా దాడి చేసేందుకు ప్రయత్నించారు. ఆయన ప్రయాణిస్తున్న వాహనంపై దాదాపు 20 మంది దాడియత్నం చేశారు. అద్దాలు దించాలంటూ కారును వెంబడించారు. అప్రమత్తమైన గన్‌మెన్‌లు వాహనాన్ని నేరుగా ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లాలని డ్రైవర్‌కు సూచించారు. ఈ ఘటనపై ఓయూ పోలీస్ స్టేషన్‌లో ఎమ్మెల్యే ఫిర్యాదు చేశారు.

# కమ్యూనిజం అజరామరం

● మరో వందేళ్లయినా ప్రజలతోనే ● సమసమాజ స్థాపనే ధ్యేయం ● ఇష్టాను సారంగా పొంగితే పొయ్యిపాలే ● స్థానిక సమరంలో అవసరమైతే ఒంటరి పోరు ● ఖమ్మం కేంద్రంగా సిపిఐ శతజయంతి వేడుక ● ప్రపంచ దేశాల నుండి తరలిరానున్న కమ్యూనిస్టు యోధులు ● అంతా ప్రజలతో మమేకమై పనిచేద్దాం ● కూనంనేని సాంబశివరావు





**కొత్తగూడెం,20 జూలై (కెరటం న్యూస్):** కమ్యూనిజం అజరామరం అని, మనిషి మనుగడ ఉన్నంత వరకు కమ్యూనిస్టులు ఉంటారని, ఈ వందేళ్ల పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి సిపిఐ అనేక పోరాటాలు, త్యాగాలు చేసిందని, రాబోయే వందేళ్ల కూడా అనునిత్యం ప్రజాక్షేత్రంలోనే ఉంటామని సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసన సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. చుంచుపల్లి మండల 8వ మహాసభ ఆదివారం ఎన్ కె నగర్ లోని కమ్మ కళ్యాణ మండపంలో ఘనంగా జరిగింది. సభా ప్రాంగణం సిపిఐ జెండాలతో ఎరుపెక్కగా, మహాసభ ప్రారంభ సూచికగా అరుణపతాకాన్ని కూనంనేని ఆవిష్కరించారు. సిహెచ్ మాధవరావు, పి రామచందర్, ఐదావత్ సుగుణ, తోట రాజు, పొలమూరి శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సభలో కూనంనేని మాట్లాడారు. పేదలు, కార్మికులు, కర్షకుల కోసం పుట్టిన పార్టీ సిపిఐ అని, అధికారం ఉన్నా లేకున్నా సమసమాజ స్థాపనే ఏకైక లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. పూటకో పార్టీ మారి రోజుకో కండువా కప్పుకోవడం గొప్పేంకాదని, నమ్మిన సిద్ధాంతం కోసం కట్టుబడి ప్రజలకు మేలు చేసేందుకు పనిచేసే వారే నిజమైన నాయకులన్నారు. ఇప్పుడున్న కొన్ని రాజకీయ పార్టీలు బూర్జువా పోకడలతో అటువారు ఇటువారు అటు మారుతూ అధికారం కోసం వెంపర్లాడుతున్నారని యద్దేవా చేశారు. మేమే గెలిపించామంటూ కొందరు గొప్పలు పోతున్నారని, కానీ కమ్యూనిస్టులే లేకుంటే మీ పరిస్థితి ఏంటో వారే అర్థం చేసుకుంటే మంచిదన్నారు. తెప్పదాటిన తర్వాత దాన్ని తగులబెట్టే గుణం ఉన్న వారికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని, ఇష్టాను సారంగా పొంగితే పొయ్యిపాలు కాక తప్పదన్నారు. ఇదే పరిస్థితి బిఆర్ఎస్ పార్టీకి పట్టిందని గుర్తు చేశారు. ప్రపంచం వ్యాప్తంగా 260 కోట్ల మంది ప్రజలు కమ్యూనిస్టుల పాలనలో ఉన్నారని, ప్రపంచ దేశాల్లో కమ్యూనిస్టు పార్టీయే అతి పెద్ద పార్టీ అని చెప్పారు. ఈ నెల 9న మోడి పాలనకు వ్యతిరేకంగా దేశవ్యాప్త బంద్కు పిలుపునిస్తే 30 కోట్ల మంది రోడ్లమీదికి వచ్చారన్నారు. ఓట్ల కోసం డబ్బులు వెదజల్లుతూ ప్రజాస్వామ్యాన్ని నవ్వుల పాలు చేస్తున్నారని, దామాషా పద్దతిలో ఓట్లను లెక్కిస్తే ఎవ్వరి సత్తా ఏంటో తేలిపోతుందన్నారు. 1964వ సం. వరకు కమ్యూనిస్టులంతా కలిసే ఉన్నారని, ఆ తర్వాతే చీలికలువచ్చాయని, ఇకనైనా అంతా ఏకతాటిపైకి వస్తే రాజ్యం మనదే అన్నారు. కేంద్రంలోని బిజెపి సర్కార్ ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టులను కాల్చి చంపుతున్నారని, 2026మార్చి 31 నాటికి దేశంలో మావోయిస్టుల లేకండా చేస్తామని చెప్పుకుంటూ హత మారుస్తున్నారని, మనిషిని చంపే హక్కు మీకు ఎవరిచ్చారని ప్రశ్నించారు. శాంతిచర్చలకు సిద్దమే అంటూ మావోయిస్టులు పలుమార్లు లేఖలు విడుదల చేసినప్పటికీ దానిని ప్రక్కకు నెట్టేసి అధికారం ఉందికదా అని నరహత్యలకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. ఇప్పటికైనా శాంతిచర్చలకు ఆహ్వానించి సామరస్య పూర్వక వాతావరణాన్ని తీసుకురావాలని కోరారు. తుపాకీ గొట్టం ద్వారా రాజ్యాధికారం రాదని, దీనిని కూడా సిపిఐ మావోయిస్టు పార్టీ దృష్టిలో పెట్టుకోవాలని సూచించారు. త్వరలో స్థానిక సమరం జరగనుంది. కొందరు అంతా తామే అంటూ ఎక్కువగా ఊహించుకుంటున్నారని అన్నారు. అయినప్పటికీ మంచి వాతావరణంలో ఎన్నికలు జరగాలని కమ్యూనిస్టులుగా కోరుకుంటున్నామని, ఆనాటి పరిస్థితులను బట్టి ఒంటరి పోరు చేసేందుకైనా సిపిఐ వెనుకాడదని చెప్పారు. గ్రామగ్రామా పార్టీని బలోపేతం చేస్తూ స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ సత్తా చాటేందుకు కలిసికట్టుగా పనిచేద్దామని పిలుపునిచ్చారు.

ఖమ్మం కేంద్రంగా శతజయంతి వేడుక

సిపిఐ శతజయంతి వేడుక 2026 డిసెంబర్ 26న ఖమ్మం కేంద్రంగా కనీవినీ ఎరుగని రీతిలో జరగబోతోందని, కమ్యూనిస్టుల సత్తా ఏంటో కారుకూతలు కూసేవారికి చూపిస్తామన్నారు. ఈ వేడుకకు ప్రపంచ దేశాల వ్యాప్తంగా కమ్యూనిస్టు యోధులు తరలిరానున్నట్లు కూనంనేని తెలిపారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా మాట్లాడుతూ స్థానిక సంస్థల సమరానికి అంతా సిద్ధంగా ఉండాలన్నారు. సిపిఐ చరిత్రను ప్రజల్లోనికి తీసుకెళదామని, మనుష్యులంతా ఒక్కటే అని, అంతరాలు లేని సమాజమే కమ్యూనిస్టుల అంతిమ లక్ష్యమని ప్రజలకు చాటి చెబుదామన్నారు. పోరాటాలతో ఎరుపెక్కిన ఈ నెలలో సరికొత్త ఉత్సాహంతో ఎర్రజెండా రెపరెపలాడాలని పిలుపునిచ్చారు. కార్మిక, రైతు, ప్రజా వ్యతిరేక విధానాలు అనుసరిస్తున్న మోడీ సర్కారు నమ్మే ద్వారా బుద్ధి చెప్పామని, ప్రజా క్షేత్రంలో తప్పుడు విధానాలు అనుసరించే వారికి సరైన సమయంలో ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. మావోయిస్టులపై పారా మిలటరీ బలగాను మోహరించి నరహత్యలు చేయడం కాదని, మీకు చేతనైతే దేశంలో పేదరికం,



అసమానతలు, అంతరాలు తొలగించాలని, అందరికీ అవసరమైన విద్యా, వైద్యం, మౌళిక సదుపాయాలు కల్పించాలన్నారు. ఇవేమీ చేతకాక విలువైన ఖనిజ సంపదను కారుచౌకగా కార్పోరేట్ల చేతుల్లో పెట్టేందుకు కుట్రలు చేస్తూ భరతమాత పేరు చెప్పుకుంటూ దేశానికి ద్రోహం చేస్తున్నారని మండిపడ్డారు. ఈ మహాసభలో జిల్లా కార్యవర్గ సభ్యులు దుర్గరాశి వెంకటేశ్వర్లు, చంద్రగిరి శ్రీనివాసరావు, చలిగంటి శ్రీనివాస్, చంద్ర నరేంద్ర కుమార్, చుంచుపల్లి మండల కార్యదర్శి వాసిరెడ్డి మురళీ, జిల్లా సమితి సభ్యులు దమ్మాలపాటి శేషయ్య, వంగా వెంకట్, గనగల్ల వీరస్వామి, వై.ఉదయ్ భాస్కర్, గెద్దాడు నగేష్, కంచర్ల జమలయ్య, బోనోత్ గోవింద్, బరిగల సంపూర్ణ, రమణమూర్తి, శ్రీశైలం, యాంద్ర మహేష్, ఎస్ నాగేశ్వరరావు, గుత్తుల సత్యనారాయణ, జకర్య తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ చుంచుపల్లి మండల కార్యదర్శిగా వాసిరెడ్డి మురళి



**కొత్తగూడెం,20 జూలై (కెరటం న్యూస్):** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ చుంచుపల్లి మండల కార్యదర్శిగా వాసి రెడ్డి మురళి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్థానిక కమ్మ కళ్యాణ మండపంలో మంగళవారం జరిగిన చుంచుపల్లి మండల మహాసభ సందర్భంగా ఈ ఎన్నిక చోటుచేసుకుంది. ఆయనతోపాటు సంయుక్త కార్యదర్శిగా గనిగాళ్ల వీరస్వామి, సహాయ కార్యదర్శిగా పొలమూరి శ్రీనివాస్ నియమితులయ్యారు. ఈ సందర్భంగా మురళి మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని చెప్పారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయనున్నట్లు తెలిపారు. మండల పరిధిలోని శాఖల వారీగా ఎప్పటికప్పుడు సమావేశాలు నిర్వహించడంతో పాటు నెలకొన్న సమస్యలను జిల్లా పార్టీ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అధిష్టాన నిర్ణయం మేరకు ముందుకు సాగుతామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో ఐఎన్టియుసి శ్రేణులు చురుగ్గా పాల్గొనాలి

మంత్రి శ్రీనివాస్ రెడ్డి అండదండలతో ముందుకు సాగాలి
రాష్ట్ర ప్రభుత్వ పథకాలను విస్తృత ప్రచారం చేయాలి
ఐఎన్టియుసి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్



**కొత్తగూడెం,20 జూలై (కెరటం న్యూస్):** త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలను ఐఎన్టియుసి శ్రేణులు కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులతో కలిసి చురుగ్గా పాల్గొనాలని ఐఎన్టియుసి కొత్తగూడెం ఏరియా ఉపాధ్యక్షులు ఎండి రజాక్ పిలుపునిచ్చారు. ఆదివారం విద్యానగర్ కాలనీలోని రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ల మురళి సూచనలతో జరిగిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను గ్రామీణ ప్రాంతాల్లో ఇంటింటికి ప్రచారం చేసే విధంగా యూనియన్ శ్రేణులు సిద్ధంగా ఉండాలన్న పిలుపునిచ్చారు. ఐఎన్టియుసి కి చెందిన కాంట్రాక్ట్ కార్మికులు ఎన్నికల ప్రచార కార్యక్రమంలో చురుగ్గా పాల్గొనాలని, కష్టపడి పనిచేసి పార్టీని అఖండ మెజారిటీతో గెలిపించాలని దానికి మీరందరూ కలిసి పార్టీ ప్రవేశపెట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి విస్తృత ప్రచారం చేయాలని కోరారు. అభివృద్ధిలో జిల్లాను పరుగులు పెట్టిస్తున్న పొంగులేటి శీనన్న మనకు అండగా ఉంటాడని స్థానిక యుద్దానికి అందరు సిద్ధంగా ఉండాలని వివరించారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్ట్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రీడపోటీల్లో రాణించాలి

**రాష్ట్ర బాక్సింగ్ పోటీలకు జిల్లా జట్టు ఎంపిక**

**జేబీపీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్**



**కొత్తగూడెం,20 జూలై (కెరటం న్యూస్):** విద్యార్థులు విద్యతో పాటు క్రీడా పోటీల్లో కూడా రాణించాలని జిల్లా బాక్సింగ్ చీఫ్ ప్యాట్రన్,జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ అన్నారు.ఆదివారం పట్టణంలోని ప్రగతి మైదానంలో జరిగిన సబ్ జూనియర్స్ బాలురు,బాలికల బాక్సింగ్ పోటీలకు ముఖ్య అతిథిగా హాజరై పోటీలలో గెలుపొందిన విజేతలకు మెడల్స్,సర్టిఫికెట్స్ బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా కామేష్ మాట్లాడుతూ.. తెలంగాణ బాక్సింగ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో సబ్ జూనియర్స్ పోటీలను 15 విభాగాల్లో ఈ నెల 25, 26, 27వ తేదీల్లో పోటీలు నిర్వహించి రాష్ట్ర జట్టును ఎంపిక చేసి జాతీయ సబ్ జూనియర్స్ బాక్సింగ్ చాంపియన్ షిప్ పోటీలకు ఎంపిక చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. అందులో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బాక్సింగ్ జట్టును ఎంపిక చేసినట్టు తెలిపారు.బాలుర విభాగం నుండి ఆర్.గణేష్, ఆర్.ఉదయ్, ఎస్.కె.అసిమ్ ఆలీ,జెస్విత్,వి.సాయి కిరణ్, కె.అరుణ్, కృష్ణ, డి.హేమంత్, కె.మధు, కె.సోహిత్ చంద్ర, బాలికల విభాగంలో ఏ.ప్రవళిక, ఎం.హనిత్య శ్రీ,లోక్షిత, కె.శరణ్య, డి.సుప్రియ, కె.అమృత వర్షిణి, బి.కీర్తన లను ఎంపిక చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాక్సింగ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాలోత్ రాజా,జిల్లా ఉపాధ్యక్షుడు ఎండీ షమీ ఉద్దీన్, జిల్లా ప్రధాన కార్యదర్శి వై.శివసుబ్రమణ్యం,కోచ్ జి.ఈశ్వర్,సహాయ కోచ్ బానోతు సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రులు బిడ్డల విద్యకు ప్రాధాన్యత ఇవ్వండి

ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎస్పీ రోహిత్ రాజ్
ఆదివాసి పల్లెలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసిన జర్నలిస్టులు
ముఖ్యఅతిథిగా హాజరైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్
ఆదివాసీ మహిళల ఘన స్వాగతం
శిబిరం ఏర్పాటుచేసిన విలేకరులను అభినందించిన ఎస్పీ
వైద్య సేవలు అందించిన ప్రముఖ వైద్యులు డాక్టర్ బాబురావు, డా.జయ, డాక్టర్ రాజశేఖర్ అయ్యప్ప, డా. స్రవంతి



**కొత్తగూడెం,20 జూలై (కెరటం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండల నల్లబండ బోడు ఆదివాసి గ్రామంలో జూలూరుపాడు మండల సీనియర్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆదివారం ఉదయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యి ప్రారంభించారు. గ్రామానికి చేరుకున్న ఎస్పీని గ్రామ మహిళలు సాంప్రదాయ రీతిలో హారతులు ఇచ్చి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి హాజరైన కొత్తగూడెం డిఎస్పీ అబ్దుల్ రహిమాన్, జూలూరుపాడు సిఐ ఇంద్రసేనారెడ్డి పుష్పగుచ్ఛ అందజేసి ఎస్పీ కి స్వాగతం పలికారు. అనంతరం రిబ్బన్ కట్ చేసి శిబిరాన్ని ఎస్పీ ప్రారంభించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ.. మారుమూల గిరిజన గ్రామంలో శిబిరాన్ని ఏర్పాటు చేయడం పట్ల స్థానిక సీనియర్ ప్రెస్ క్లబ్ సభ్యులను అభినందించారు. గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలన్నారు. అటవీ ప్రాంతంలో ఉంటున్నందున అటవీ జంతువుల వేటకు వెళ్లి అనవసరంగా కేసులలో ఇరుక్కోవద్దని సూచించారు. గ్రామాలలో చదువుకున్న యువత ఉద్యోగాల కోసం ప్రయత్నించకుండా తమకున్న కొద్దిపాటి వ్యవసాయం చూసుకుంటూ గ్రామాలలోనే గడపవద్దని బయటకు వచ్చి ముందుగా ఏదో ఒక చిన్న ఉద్యోగం చూసుకొని తద్వారా ఉన్నత శిఖరాల వైపు పయనించాలని సూచించారు. చదువుకు ప్రాధాన్యత ఇచ్చి ప్రతి ఒక్కరు ఉత్తమ పిల్లలను చదివించి వారి భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని అన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంకు చెందిన



కొత్తగూడెం పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ ఇరుకు బాబురావు, డాక్టర్ జయ, డాక్టర్ రాజశేఖర్ అయ్యప్ప, డాక్టర్ స్రవంతి నల్లబండబోడు, రామచంద్రాపురం, అనంతారం తదితర గ్రామాల నుండి తరలివచ్చిన 200 మందికి పైగా రోగులకు వైద్య పరీక్షలు చేశారు. కొత్తగూడెం కు చెందిన శ్రావణి మెడికల్ డిస్ట్రిబ్యూటర్స్ అధినేత ఢిల్లీ వెంకటేశ్వరరావు ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జూలూరుపాడు సీనియర్స్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొలిపాక చంద్రశేఖర్, బాపట్ల మురళి, గుండా సత్యనారాయణ, చాపల మడుగు నరసింహారావు, తంబర్ల పుల్లారావు, ఉసికల రమేష్, షేక్ బుడెన్ పాషా, క్యూ న్యూస్ రాజు, నల్లగట్ల దిలీప్ కుమార్, జస్వంత్, గోగుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు





కెరటం న్యూస్



# మున్నూరు కాపు ఐక్యతకు కృషి చేస్తా

## చంద్రుగొండ గ్రంధాల భవన నిర్మాణానికి సహకరిస్తా

## జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబు



కొత్తగూడెం,20 జూలై (కెరటం న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మున్నూరు కాపుల ఐక్యతకు మున్నూరు కాపు బిడ్డగా కృషి చేస్తానని, అదేవిధంగా చంద్రుగొండ మండల బిడ్డగా చంద్రుగొండలో గ్రంధాలయ భవన నిర్మాణానికి పూర్తిగా సహకరిస్తానని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంధాలయ నూతన చైర్మన్ పసుపులేటి వీరబాబు హామీ ఇచ్చారు. మండల మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో జిల్లా గ్రంథాల చైర్మన్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం జిల్లా కో- కన్వీనర్ లంక నరసింహారావు, మండల అధ్యక్షులు రామిశెట్టి సైదయ్య, ప్రధాన కార్యదర్శి వెలగల మధు, అంచ కృష్ణ, కూసాల లక్ష్మీపతి,పులి సత్యం, శెట్టిపల్లి కృష్ణయ్య, యాసం కాశీ విశ్వనాథ్, రామ్ శెట్టి వెంకటేశ్వర్లు, ఆకుల శ్రీనివాసరావు, సుంకర రామారావు, భోగి కృష్ణ, అంచ యాకయ్య, గాదె రామకృష్ణ, చలవాది రామారావు, రంగిశెట్టి నరేష్, పసుపులేటి రాము, గోరంట్ల శ్రీను, కొండారపు నరేష్, చల్ల మల్లయ్య, ఆదిమల్ల రమేష్, పసుపులేటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# గాయకుడు రాహుల్ సిప్లిగంజ్‌కు రూ.కోటి నజరానా



మూవీ న్యూస్,20 జూలై (కెరటం న్యూస్): గోల్డెన్ గ్లోబ్ అవార్డు విన్నర్ తెలంగాణ గాయకుడు రాహుల్ సిప్లిగంజ్‌కు తెలంగాణ ప్రభుత్వం కోటి రూపాయల నగదు బహుమతిని ప్రకటించింది. హైదరాబాద్ బోనాల పండుగ సందర్భంగా ఈ ప్రకటనను విడుదల చేసింది. 'నాటు నాటు' పాటకు ఆస్కార్ అవార్డు వచ్చిన అనంతరం ఈ పాట పాడిన రాహుల్ సిప్లిగంజ్‌పై పలువురు ప్రముఖులు ప్రశంసలు కురిపించిన విషయం తెలిసిందే. తాజాగా అతడు తెలంగాణ పాటలను ప్రోత్సహిస్తున్న సందర్భంగా ఈ నగదుని ప్రకటించింది ప్రభుత్వం.

# నితీశ్‌ను పక్కన పెట్టండి..

## ఇప్పటికైనా అతడిని ఆడించండి: హర్భజన్



స్పోర్ట్స్ న్యూస్ ,20 జూలై (కెరటం న్యూస్): భారత్-ఇంగ్లండ్ మధ్య నాలుగో టెస్టు జూలై 23 నుంచి మాంచెస్టర్ వేదికగా ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్‌లో గెలిచి లార్డ్స్ టెస్టులో ఓటమికి బదులు తీర్చుకోవాలని టీమిండియా కసితో ఉంది. ఈ కీలక మ్యాచ్ కోసం గిల్ సేన నెట్స్‌లో తీవ్రంగా శ్రమిస్తోంది. ఈ క్రమంలో మాంచెస్టర్ టెస్టు కోసం భారత్ తమ ప్లేయింగ్ ఎలెవన్‌లో చేయవలసిన మార్పులను మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ సూచించాడు.

ఆల్‌రౌండర్ నితీశ్ కుమార్ రెడ్డి స్థానంలో మణికట్టు స్పిన్నర్ కుల్దీప్ యాదవ్‌ను ఆడించాలని భజ్జీ టీమ్ మెనెజ్మెంట్‌ను కోరాడు. ఈ సిరీస్‌లో తొలి మూడు మ్యాచ్‌లకు కుల్దీప్ యాదవ్ బెంచ్‌కే పరిమితమయ్యాడు, రెండో టెస్టులో కుల్దీప్ ఆడుతాడని అంతా భావించారు. కానీ హెడ్‌కోచ్ గౌతమ్ గంభీర్, కెప్టెన్ గిల్.. వాషింగ్టన్ సుందర్‌ను తుది జట్టులోకి తీసుకున్నారు.

సుందర్ మెరుగైన ప్రదర్శన చేయడంతో మూడో టెస్టులో కూడా అతడిని కొనసాగించారు. ఇప్పుడు మాంచెస్టర్ వికెట్ కాస్త ఫ్లాట్ ఉండే అవకాశమున్నందన కుల్దీప్‌ను ఆడించాలని చాలా మంది అభిప్రాయపడుతున్నారు. ఈజాబితాలో భజ్జీ కూడా చేరాడు.


ఇప్పటికైనా అతడిని ఆడించండి..

"బర్మింగ్‌హామ్‌లో జరిగిన రెండో టెస్టులో కుల్దీప్ యాదవ్‌ను ఆడించాలని నేను సూచించాను. కానీ అతడికి తుది జట్టులో చోటు దక్కలేదు. ఆ తర్వాత లార్డ్స్ టెస్టులోనైనా ఛాన్స్ ఇవ్వండి చెప్పాను. అప్పుడు కూడా అతడిని బెంచ్‌కే పరిమితం చేశారు. మాంచెస్టర్ టెస్టులో కుల్దీప్ యాదవ్‌ను కచ్చితంగా ఆడించాలి. ఎందుకంటే ఇంగ్లీష్ బ్యాటర్లు అతడి బౌలింగ్‌ను అర్థం చేసుకోవడానికి ఇబ్బంది పడతారు.

దూకుడుగా ఆడే ఇంగ్లండ్ బ్యాటర్లకు కుల్దీప్‌ను ఎటాక్ అంత సులువు కాదు. అతడికి బంతిని రెండు వైపులా టర్న్ చేసే సత్తా ఉంది. కుల్దీప్ కీలక సమయాల్లో వికెట్లు పడగొట్టే మిస్టరీ బౌలర్. టెస్టు క్రికెట్‌లో కొత్త బంతితో వికెట్ల పడగొట్టే బౌలర్ కాదు, పాత బంతితో కూడా అద్భుతాలు చేసే బౌలర్ జట్టుకు కావాలి.

ఆ సత్తా కుల్దీప్ వద్ద ఉంది. కాబట్టి కుల్దీప్ కోసం భారత జట్టు మెనెజ్‌మెంట్ ఓ బ్యాటర్‌ను పక్కన పెట్టాల్సి వస్తోంది. నేను టీమ్ మెనెజ్‌మెంట్‌లో భాగంగా ఉంటే నేరుగా నితీశ్ స్థానంలో కుల్దీప్‌ను జట్టులోకి తీసుకువస్తాను అని ఓ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో హర్భజన్ పేర్కొన్నాడు.

# కేరళలో... కలర్‌ఫుల్ పాటతో!



మూవీ న్యూస్,20 జూలై (కెరటం న్యూస్): పరుగులు పెడుతోంది చిరంజీవి - అనిల్ రావిపూడి కలయికలోని సినిమా. పక్కా ప్రణాళికతో అనుకున్నట్టుగానే చిత్రీకరణ కొనసాగుతోంది. ప్రస్తుతం కేరళలో ఓ పాటని, కొన్ని కీలక సన్నివేశాల్ని తెరకెక్కిస్తున్నారు. నాయకానాయికలు చిరంజీవి, నయనతారపై చిత్రీకరిస్తున్న ఈ పాట కలర్‌ఫుల్‌గా, మంచి మెలోడీతో సాగుతుందని సినీ వర్గాలు తెలిపాయి. పెళ్లి సందడితో సాగే ఈ పాట ఓ సంబరాన్ని కళ్లకు కట్టనుంది. "చిరంజీవిని స్టైలిష్‌గా ఆవిష్కరించనున్న చిత్రమిది. అనిల్ రావిపూడి మార్క్ వినోదంతో, ఒకప్పుడు చిరంజీవి తన సినిమాలతో చేసిన సందడిని గుర్తు చేస్తుంద"ని సినీ వర్గాలు తెలిపాయి. అయితే కేరళలో చిత్రీకరణ జరుగుతున్న ప్రదేశం నుంచి లీక్ అయిన కొన్ని వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంపై నిర్మాణ సంస్థ స్పందించింది. ఈ సినిమాకి సంబంధించిన అనధికారిక వీడియోలు, ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో పంచుకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఓ ప్రకటనలో హెచ్చరించింది. ఈ చిత్రాన్ని షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకాలపై సాహు గారపాటి, సుస్మిత కొణిదెల నిర్మిస్తున్నారు.

# పవన్‌కల్యాణ్‌కి జోడీగా రాశీఖన్నా



మూవీ న్యూస్,20 జూలై (కెరటం న్యూస్): పుష్కరకాలంగా కెరీర్‌ని కొనసాగిస్తున్న కథానాయిక రాశీ ఖన్నా. ఇప్పటివరకూ ఆమెకు అగ్ర కథానాయకుడు పవన్‌కల్యాణ్‌తో కలిసి నటించే అవకాశం దక్కలేదు. 'ఉస్తాద్ భగత్‌సింగ్'తో ఆ అవకాశాన్ని సొంతం చేసుకొంది. హరీశ్‌శంకర్ దర్శకత్వంలో పవన్‌కల్యాణ్ కథానాయకుడిగా తెరకెక్కుతున్న చిత్రం 'ఉస్తాద్ భగత్‌సింగ్'. ఇందులో శ్రీలీల ఓ కథానాయికగా నటిస్తోంది. ఇద్దరు కథానాయికలకి చోటున్న ఈ కథలో మరో పాత్ర కోసం రాశీ ఖన్నాని ఎంపిక చేసుకున్నారు. ఇప్పటికే ఆమె సెట్‌లోకి అడుగు పెట్టారు. ప్రస్తుతం హైదరాబాద్‌లో ఈ సినిమా చిత్రీకరణ సాగుతోంది. పవన్‌కల్యాణ్‌తోపాటు, ఇతర తారాగణంపై కీలక సన్నివేశాల్ని తెరకెక్కిస్తున్నారు. విజయవంతమైన 'గబ్బర్‌సింగ్' తర్వాత పవన్‌కల్యాణ్ – హరీశ్‌శంకర్ కలయికలో రూపొందుతున్న చిత్రమిది. మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ ఎర్నేని, వై.రవిశంకర్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు.